# ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16+4

శనివారం 5 మే 2018


ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

## మూడు లక్షల మందికి శిక్షణ

### ఏపీఎస్ఎస్‌డీసీ ప్రత్యేక కార్యదర్శి గంటా సుబ్బారావు




మాట్లాడుతున్న ఏపీఎస్ఎస్‌డీసీ స్పెషల్ సెక్రటరీ ప్రొఫెసర్ గంటా సుబ్బారావు

**జేఎన్టీయూకే, మే 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధిసంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) ద్వారా మూడు లక్షల మందికి శిక్షణ ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సంస్థ ప్రత్యేక కార్యదర్శి ప్రొఫెసర్ గంటా సుబ్బారావు తెలిపారు. జేఎన్టీయూకే సెనేట్‌హాల్లో ఏపీఎస్ఎస్‌డీసీ, డిపార్ట్‌మెంట్‌ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇన్నోవేషన్ విభాగం ఆధ్వర్యంలో సెన్సిటైజేషన్ ప్రోగ్రాం టు ఆపరేషనలైజ్ సీమెన్స్ సెంటర్స్ ఇన్ ఈస్ట్‌గోధావరి క్లస్టర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జ్‌వీసీ ప్రొఫెసర్ రామకృష్ణారావు, ప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్ గంటా సుబ్బారావు, డిజైన్‌టెక్ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ హరిప్రసాద్, ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ శైలజ, రెక్టార్ పూర్ణానందం, ఓఎస్‌డీ ప్రొఫెసర్ కేవీ రమణ పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ సమన్వయకర్త ప్రొఫెసర్ సుమలత కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నూరు శాతం విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా వారినైపుణ్యాలను అభివృద్ధి పరిచేదిశగా శిక్షణ ఇచ్చేందుకు 40స్కిల్ డవలప్‌మెంట్ కేంద్రాలను నెలకొల్పారన్నారు. వాటిలో 34సాంకేతిక స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలుగాను, 6 సెంటర్‌ఆఫ్ ఎక్సలెన్స్‌గానూ తీర్చిదిద్ది మెకానికల్, ఈసీఈ, ఈఈఈ విభాగాల్లో ప్రయోగశాలలను నెలకొల్పినట్లు వివరించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ సుబ్బారావు మాట్లాడుతూ ఆధునిక ల్యాబ్ సౌకర్యాలను స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల్లో నెలకొల్పి స్కిల్‌సెట్‌ను అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ఇటీవల కియా మోటార్స్ అనంతపురం జేఎన్టీయూలో కొన్నివేలమంది విద్యార్థులను ఎంపికచేసి వారిని జార్జియా, అట్లాంటాలోని పరిశ్రమలను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించిందని ఇంకా 1500మంది నిరుద్యోగులకు అవకాశం కల్పించనుందన్నారు. కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి దీనిద్వారా లబ్ధిపొందేలా కృషిచేయాలన్నారు. అనంతరం ఇన్‌చార్జ్ వీసీ రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలలు, అధ్యాపకులు, విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. జేఎన్టీయూకేలో త్వరలో సాంకేతిక ప్రదర్శనలను నిర్వహించి నూతన పరికరాలపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ డైరెక్టర్లు, ప్రోగ్రాం డైరెక్టర్లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

● జేఎన్టీయూకే



### ఈఈఈ విద్యార్థులకు పలు రంగాల్లో

## ఉద్యోగావకాశాలు

▸ జేఎన్టీయూకే ఐఐఐపీటీ డైరెక్టర్ ఈఈఈ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.శివనాగరాజు



**జేఎన్టీయూకే, మే 4:** ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో బీటెక్, ఎంటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు పలు రంగాలకు చెందిన కంపెనీల్లో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయని జేఎన్టీయూకే ఐఐఐపీటీ డైరెక్టర్ ఈఈఈ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.శివనాగరాజు తెలిపారు. ఈ కోర్సుకు సంబంధించి ఆయన తెలిపిన పలు వివరాలు.

● యూసీఈకే ఈఈఈ విభాగంలో 55 సీట్లు ఉంటాయి. వాటిలో 50 సీట్లను ఎంసెట్ ద్వారాను.. ఐదు సీట్లను లేటరల్ ఎంట్రీ విద్యార్థుల ద్వారా భర్తీచేస్తారు. ఏపీ ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించడం ద్వారా ఈఈఈ విభాగంలో విద్యార్థులు చేరవచ్చు.




● ఎంటెక్‌లో ఈ విభాగానికి హైఓల్టేజ్ ఇంజనీరింగ్, అడ్వాన్స్‌డ్ పవర్‌సిస్టం కోర్సులతోపాటు ఈఏడాది పవర్ ఎలక్ట్రానిక్స్ డ్రైవ్స్ కోర్సును కూడా ప్రవేశపెడుతున్నారు. ఒక్కో కోర్సులో 25 సీట్లు ఉంటాయి. వాటిలో 18సీట్లను గేట్, ఏపీపీజీఈసెట్ ద్వారాను.. ఏడు సీట్లను స్పాన్సర్డ్ కోటాలోను భర్తీచేస్తారు. యూజీ, పీజీ ఈఈఈ విభాగంలో పూర్తిచేసిన విద్యార్థులకు ఏపీజెన్‌కో, ట్రాన్స్‌కో, ఏపీడిస్కం, టీసీఎస్, యాక్షంసురీస్ వంటి కంపెనీల్లో అధికవేతనాలతో ఉద్యోగాలు లభిస్తాయి. ఇంజనీరింగ్‌లోను ఈసీఈ, సీఎస్ఈ, ఐటీ విభాగాలతో పోలిస్తే ఈఈఈ విభాగ విద్యార్థులకు ప్రభుత్వరంగంలో ఉద్యోగావకాశాలు ఎక్కువ.

● ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థులు ఈఈఈ కష్టంగా ఉంటుందని అనుకుంటారు. ఇంజనీరింగ్‌లో ఏ విభాగమైన ఒకేలా ఉంటాయి. కాబట్టి అన్ని విభాగాలు ఒక్కటే. విద్యార్థులు అపోహలు నమ్మవద్దు. పరిశోధనల్లో రాణించాలనుకుని విద్యార్థులు పీజీ చేస్తే బాగుంటుంది.